హామీలు నీటి మూటలే..!

ఎన్నికలు వస్తున్నాయి.. నేతలు గద్దెనెక్కుతున్నారు.. హామీలిచ్చిన నేతలు ఆ తరువాత వాటిని పట్టించుకోకపోవడంతో ఆయా గ్రామాల్లో ఏళ్ల తరబడి సమస్యలు అలాగే ఉంటున్నాయి. మళ్లీ ఎన్నికలొచ్చాయి.. ఓట్ల కోసం నేతలు వస్తుండటంతో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలపై హామీ ఇస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యాన మండలంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై కథనం.

– ఇల్లెందురూరల్

ఏళ్లు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోని సమస్యలు

- విద్య, ఉపాధి, సాగునీరు రంగాల్లో వెనుకబాటు
- ఈ ఎన్నికల్లో హామీ ఇస్తారని ప్రజల ఎదురుచూపులు


ఇల్లెందు మండలంలోని యువజన శిక్షణ కేంద్రం

చుక్క నీరు రాని 'సీతారామ'..

ఇల్లెందు మండలం సరిహద్దునే సీతారామ ప్రాజెక్టుకు 2016 ఫిబ్రవరి 16న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.13,057 కోట్లు ప్రాజెక్టు అంచనా వ్యయంగా ప్రకటించి మొదటి విడతగా రూ.7,926 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఎనిమిదేళ్లు గడుస్తున్నా నేటికీ ఇల్లెందు మండలానికి చుక్క నీరు చేరలేదు. మండలంలో ముర్రేడు, మస్సివాగు వంటి ప్రధాన వాగులు ప్రవహిస్తున్నా ఎక్కడా వంద ఎకరాలు పండించే చెరువు కనిపించదు. వాగులపై చెక్‌డ్యాంలు కూడా కనిపించవు. చెప్పుకోవడానికి మస్సివాగుపై ఒక చెక్‌డ్యాం నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఫలితంగా నేటికీ ఇల్లెందు మండల రైతులు భూగర్భ జలాలు, వరుణుడి కరుణపై ఆధారపడి వ్యవసాయం చేసుకోవాల్సిన దుస్థితి.

డిపో ఏర్పాటైనా...

మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలన్న కోరిక ఎట్టకేలకు నెరవేరింది. కానీ డిపో ఏర్పాటైందన్న సంతోషం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో ఏ ఒక్కరిలోనూ కనిపించడం లేదు. ఇల్లెందు నుంచి గుండాల, ఇల్లెందు నుంచి మహబూబాబాద్, ఇల్లెందు నుంచి కొత్తగూడెం, ఖమ్మం మార్గాలు మినహాయిస్తే కొత్తగా బస్సులు ప్రయాణించిన మార్గాలు మచ్చుకైనా ఒక్కటీ కనిపించదు. కొత్తగా ఏజెన్సీ పల్లెలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలన్న ప్రజల విన్నపం అరణ్యరోదనగానే మిగిలిపోతోంది.

సాంకేతిక విద్య అంతంతే..

సింగరేణి సంస్థకు జన్మనిచ్చిన మండలం ఇల్లెందు. సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక పట్టణాలు, మండలాల్లో ఉన్నత, సాంకేతిక విద్యా కళాశాలలు ఏర్పాటయ్యాయి. కానీ పుట్టినింటిలో మాత్రం పదో తరగతి వరకు మాత్రమే పరిమితం చేశారు. ఒక్క సాంకేతిక విద్యాసంస్థ ఏర్పాటు చేయడం పెద్ద భారం కాబోదు. కానీ ఆ దిశగా మన ప్రజాప్రతినిధుల ప్రయత్నాలు, కార్మిక సంఘాల ఒత్తిడి పెద్దగా కనిపించని ఫలితంగానే సంస్థ మిన్నకుండిపోయిందన్న ఆరోపణలు లేకపోలేదు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇల్లెందుకు మంజూరైన ఐటీఐ కళాశాల కాగితాలకే పరిమితమై వెక్కిరిస్తోంది.

ఉపాధి శిక్షణ ఉత్తమాటే..

మండలంలో దశాబ్దం క్రితం నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో యువజన శిక్షణ కేంద్రాన్ని భారీ వ్యయంతో నిర్మించారు. కానీ అనతికాలంలోనే ఈ కేంద్రాన్ని ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న యువత ఏడాది గడవకముందే ఉపాధి లేక ఇంటిముఖం పడుతున్నారు. భారీ వ్యయంతో నిర్మించిన వైటీసీపై ఉన్నతాధికారులు, అమాత్యుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆశించిన ఫలితలు కనిపించడం లేదు.

సాగునీటి సౌకర్యం మెరుగుపర్చాలి



ఇల్లెందు మండలంలో పంటలు పండించుకునేందుకు సరైన నీటి వనరు లేదు. సీతారామ పేరుతో ఆశలు కల్పించి నీరుగార్చారు. వరుణుడు కరుణిస్తేనే పంటలు పండించుకునే పరిస్థితి మాది. ఈ దఫానైనా సాగునీటి వనరులు కల్పించడంపై పాలకులు దృష్టి సారించాలి.

– నందిరి రమేష్, మొండితోగు, ఇల్లెందు మండలం

విద్యాసంస్థలు నెలకొల్పాలి



ఇల్లెందు కేంద్రంగా ప్రభుత్వ ఐటీఐ, పీజీ కళాశాలలను నెలకొల్పాలి. ఎన్నికల సమయంలో నేతలు హామీలు ఇస్తున్నారే తప్పా ఆచరణలో విఫలమవుతున్నారు. ఇల్లెందు నుంచి వందల సంవత్సరాలు బొగ్గు తరలించుకుపోయిన సింగరేణి సంస్థను ఒప్పించైనా సాంకేతిక, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు నేతలు కృషి చేయాలి.

– బొమ్మ సతీష్, తిలక్‌నగర్

చిన్నతరహా పరిశ్రమలు వచ్చినా మేలు



చెప్పుకోవడానికి అపారమైన భూగర్భ ఖనిజ, అటవీ సంపద ఉన్న ప్రాంతమైనప్పటికీ ఇల్లెందులో సింగరేణి మినహాయిస్తే ఒక్క పరిశ్రమ కూడా లేదు. భారీ వ్యయంతో నిర్మించిన వైటీసీని వినియోగించడంలో విఫలమవుతున్నారు. కనీసం చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు కోసమైనా కృషి చేయాలి.

– వాంకుడోత్ విజయ్, భూపేష్‌నగర్

విశ్వాసాన్ని కోల్పోయిన బీజేపీ, బీఆర్‌ఎస్

- ఎమ్మెల్యే కూనంనేని


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాంబశివరావు

సింగరేణి(కొత్తగూడెం): కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకోసం కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు జిల్లాలో స్థానం లేకుండా చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ నియోజక వర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మతతత్వ, కార్పొరేట్ విధానాలతో బీజేపీ అహంకార, దోపిడీ విధానాలతో బీఆర్‌ఎస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని, ఖమ్మం జిల్లాలో ఆ పార్టీలను ప్రజలు ఆదరించే పరిస్థితిలో లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, పూర్ణచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం


జూలూరుపాడు: ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు


పాల్వంచ: ప్రచారం చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

జూలూరుపాడు: సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలిపించాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్‌నాయక్ అన్నారు. రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్, వామపక్ష నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం మండల కేంద్రం, వెంగన్నపాలెంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల గ్రామానికి చెందిన 150 బీఆర్‌ఎస్ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. భేతాళపాడు, వెంగన్నపాలెం గ్రామాలకు పలు బీఆర్‌ఎస్ కుటుంబాలు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. వారికి వెంకటరెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాళోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరి సుమంత్, నరసింహారావు, శీరంశెట్టి భూపతిరావు, ధరావత్ రాంబాబు, రాంశెట్టి నాగేశ్వరరావు, దేవరకొండ కిరణ్, సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్, వెంకటి, కడియాల సత్యనారాయణ, గార్లపాటి పవన్ కుమార్, ఎస్‌కె.చాంద్‌పాషా, నున్నా రంగారావు, రోకటి సురేష్, నర్వనేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, కృష్ణయ్య, యల్లంకి పుల్లయ్య, లేళ్ల గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మోదుగు రామక్రిష్ణ, నాగరాజు, బానోత్ ధర్మా, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని పార్లమెంట్ ఎన్నికల కో ఆర్డినేటర్ నాగా సీతారాములు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో ఉపాధిపనులు నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సీపీఐ, సీపీఎం నాయకులతో సందర్శించి రాఘురాంరెడ్డి గెలిపించాలని కోరారు. నాయకులు చంద్రగిరి, బి.వీరబాబు, అజ్మీరమోహన్, నాగయ్య, శ్రీను, ఉపేందర్, రాంబాబు, ప్రసాద్, రాధాకృష్ణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఎడవల్లి కృష్ణ మండల పరిధిలోని కిన్నెరసాని, రాజాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో కోరారు. చావా వీరయ్యచౌదరి, గద్దల రమేష్, కె.సోమయ్య, చారి, హిమని, సాంబయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, పెద్దబాబు, రాములు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియా పరిధిలోని మైన్స్, డిపార్ట్‌మెంట్లలో రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తు ఐఎన్‌టీయూసీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కె.నరేందర్, పోశం శ్రీనివాస్, శనిగరపు కుమార్, సాగర్, కుమార్‌రావు, బాలేరు, లెనిన్ బాబు, గోవర్దన్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

పాల్వంచ: రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేశ్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు ముక్తేవి గిరీష్ ఆధ్వర్యంలో పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్‌ఎస్‌యూఐ జనరల్ సెక్రటరీ మండడి మనోహర్ యాదవ్, సోమిశెట్టి భార్గవ్ సాయి, కొత్తపల్లి సాయికృష్ణ, సాయిప్రదీప్, క్రాంతి, సంప్రీత్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీలకు టెంట్లు ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

పాల్వంచరూరల్: మండుతున్న ఎండలో అరకొర సౌకర్యాలతో పనిప్రదేశంలో ఉపాధి కూలీల అవస్థలపై బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'ఉపాధి కూలీలు విలవిల' కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు గురువారం మండలంలో ఉపాధి పనులు చేస్తున్న పనిప్రదేశంలో ఎక్కువ కూలీలు ఉన్నచోట టెంట్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా మెడికల్ కిట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, చల్లటి తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యాలను ఎంపీడీఓ విజయభాస్కరెడ్డి, ఏపీఓ రంగాలు పర్యవేక్షించారు.

క్లుప్తంగా

నిలిచిపోయిన నీటి సరఫరా

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కిన్నెరసాని నీటి సరఫరా మూడు రోజులుగా నిలిచిపోయింది. దీంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పట్టణ పరిధిలోని గాజుల రాజంబస్తీ, హనుమాన్‌బస్తీ, కూలీలైన్, మధుర బస్తీ, రామటాకీస్ ఏరియాలలో నీటి సరఫరా నిలిచిపోయింది. ఎంపీ ఎన్నికల వేళ ఒక వైపు అన్నీ పార్టీల నాయకులు హామీలు ఇస్తూ ఇంటింటి ప్రచారాలు చేస్తున్నారే తప్పా, మూడు రోజులుగా నీటి సరఫరా బంద్ అయితే పట్టించుకునే నాథుడు కరువైయ్యాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మున్సిపల్ డీఈ రవికుమార్‌ను వివరణ కోరగా గాలిదుమారానికి పలు చోట్ల విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, దీంతో పాటుగా ఫిల్టర్‌బెడ్‌లో మోటర్ మరమ్మతులకు గురి కావడంతో నీటి సరఫరా నిలిచిందని, మరమ్మతులు చేయించి నీటి సరఫరాను వార్డుల వారీగా విడుదల చేస్తున్నామని తెలిపారు.

జోరందుకున్న ప్రచారాలు

చుంచుపల్లి: మండలంలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. రుద్రంపూర్‌లో బూత్ అధ్యక్షులతో బీజేపీ చుంచుపల్లి మండలాధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపించాలని కోరారు. నాయకులు వడ్డే రమేష్, స్వప్న, పొనుగంటి రాజు, సిహెచ్ క్రాంతి, రతన్‌లాల్, మహేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కోరుతూ 3 ఇంక్లైన్‌లో బోడ శారదా, గణేష్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. చుంచుపల్లి మండలాధ్యక్షులు అంతోటి పాల్ ఆధ్వర్యంలో నంద తండలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు అంతోటి రాజు, మంగీలాల్, వార్డ్ మెంబర్ రవి, సురేష్, నున్న నాగేశ్వరరావు, గడిదేసి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ సప్లయీస్ కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న మల్లెల వెంకటేశ్వర్లు

ఇల్లెందు: ఇల్లెందు మున్సిపల్ వాటర్ సప్లయీస్ కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. పట్టణంలోని మాస్‌లైన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 11 మందితో ఏర్పాటైన నూతన కమిటీలో అధ్యక్షులుగా దుర్గ మహేష్, ఉపాధ్యక్షులుగా రాపర్తి రాజు, కార్యదర్శి కేశబోయిన సదా, సహాయ కార్యదర్శి ప్రశాంత్ భవారియా, కోషాధికారి రాకేష్‌లను ఎన్నిక చేశారు. ఈ సమావేశంలో యాకుబ్‌షావలీ, మల్లెల వెంకటేశ్వర్లు, ఫయాస్, గురునాధం, వీరన్న, రాకేష్, సంజీవ్, నందు, పెద్ది శ్యామ్, తోకల రవి పాల్గొన్నారు.

వితరణ

జూలూరుపాడు: మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన మేకలకాపరి ఆవుల గోపయ్య ఇటీవల మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు దుద్దుకూరి సుమంత్ పరామర్శించి క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళ్లూరు వెంకటేశ్వరరావు, తూము కోటయ్య, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, చిట్టిబాబు, గోపాలక్రిష్ణ, మద్దెబోయిన నాగరాజు, వెంకటేశ్వర్లు, శేఖర్, సుధీర్, సాయి, పాల్గొన్నారు.

చెరువు మట్టి వినియోగంతో దిగుబడులు


మట్టి తీసే కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

పాల్వంచరూరల్: పంటపొలాల్లో చెరువు వండ్రుమట్టిని వినియోగించడంతో అధిక దిగుబడిలు సాధించవచ్చని ఎంపీడీఓ కె.విజయభాస్కరరెడ్డి తెలిపారు. మండల పరిధి మల్లారం పంచాయతీలోని చెరువు పూడిక తీత పనులను గురువారం ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు మట్టి సారవంతమైందని, దీనిని పొలాల్లో వినియోగించడంతో రైతులు అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. ట్రాక్టర్లు తెచ్చుకుని కూలీలకు ఎలాంటి డబ్బులు చెల్లించకుండా మట్టిని కూలీలు నింపడం జరుగుతుందని, రైతులు చెరువు మట్టిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పరిశీలన..

రేగులగూడెం, మందేరకలపాడు, కారెగట్టు, సత్యనారాయణపురం, పాయకారియానంబైల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, బాతురూం సౌకర్యాలను పరిశీలించారు. ఏపీఓ పొరండ్ల రంగా, టీఏ సుజాత, పంచాయతీ కార్యదర్శులు రణధీర్, పరుశురాం, రాజు, నవీన్, నరేష్, సతీష్, బాబా, రవళి పాల్గొన్నారు.

కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించండి


ఉపాధి పనులు వద్ద ప్రచారం చేస్తున్న నాయకులు

టేకులపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీచేస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని పార్టీ నాయకులు ఎట్టి నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం టేకులపల్లి మండలం బోడు పంచాయతీ ఒడ్డుగూడెంలో ఉపాధి హామీ కూలీల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చింత మంగమ్మ, పాపారావు, కృష్ణ, కుంజ నాగేశ్వరరావు, బాలకృష్ణ, పూనెం హనుమంతరావు, పూనెం సామ్రాట్, కల్తీ లక్ష్మీనారాయణ, పూనెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నర్సింహారావు, మాణిక్యారం మాజీ సర్పంచ్ మోకాళ్ల కృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని మాణిక్యారం గ్రామపంచాయతీ ఎల్లాపురంతండాలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు రంగయ్య, లచ్చిరాం, బాను, రాందాస్, భాస్కర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీని ఓడించాలి

జూలూరుపాడు: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీని ఓడించాలని సీపీఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్రబాబు అన్నారు. గురువారం జూలూరుపాడులో జరిగిన సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇండియా కూటమి అభ్యర్థి రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి, బీఆర్‌ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి మధు, ఎస్కే.నాగుల్‌మీరా, మేడ భూషయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, భోగిన్ని వెంకటేశ్వర్లు, యల్లంకి శ్రీను, తాతా నరసింహారావు, వీరయ్య పాల్గొన్నారు.

పాల్వంచలో భారీ వర్షం


సంగం గ్రామంలో ప్రధాన వీధిలో ప్రవహిస్తున్న వర్షపు నీరు


పాల్వంచరూరల్: పాల్వంచ మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వీధుల్లో వరదనీరుప్రవహించింది. పంటపొలాల్లో ఉన్న ధాన్యం నిల్వలు వర్షానికి తడవకుండా రైతులు పరదాలు కప్పి రక్షణ చేసుకున్నారు.

పొంగులేటి ఆధ్వర్యంలో చేరికలు


మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

కొత్తగూడెంరూరల్: వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, ప్రశాంతినగర్ ఎంపీటీసీ ముక్కెర శిరీష్, మేరెడ్డి జనార్దన్‌రెడ్డిలకు మంత్రి పొంగులేటి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

బీజేపీ హయాంలో రైతులకు సవాళ్లు


అభివాదం చేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరల చట్టం, రుణమాఫీ చేయకపోవటాన్ని రైతులకు వివరిస్తామని, బీజేపీ హయాంలో రైతులు అనేక సవాళ్లను ఎదుర్కొవాల్సి వచ్చిందని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు అన్నారు. గురువారం కొత్తగూడెంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రైతులకు మోసం చేసిన బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. నాయకులు కాసాని అయిలయ్య, గుమ్మడి నర్సయ్య, ఏవురి బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ, ముద్దా భిక్షం, నరేంద్రకుమార్, రేపాకుల శ్రీను, జాతోట్ కృష్ణ, రాము, బుర్రా వెంకన్న, ధర్మా, కందగట్ల సురేందర్, గౌని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎస్సైకు నివాళి..

జూలూరుపాడు: పాపకొల్లు గ్రామానికి చెందిన రిటైర్డ్ క్రైమ్ బ్రాంచ్ ఎస్సై శ్రీనాథరాజు జానకి రామరాజు(70) అనారోగ్యంతో మృతిచెందగా పలువురు గురువారం నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన బాల్యమిత్రుడు, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ జానకిరామరాజు మృతదేహాన్ని సందర్శించి కంటతడి పెట్టుకున్నారు.

బలరాంనాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం


ఇల్లెందు: స్టేషన్ బస్తీలో ఇంటింటి ప్రచారం..


ఇల్లెందురూరల్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న చీమల వెంకటేశ్వర్లు

ఇల్లెందు: మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తు పట్టణంలోని స్టేషన్ బస్తీలో గురువారం ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ లక్ష్మీ, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, లక్ష్మణ్, స్వరూప, ఈశ్వర్, చెంచమ్మ, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: బలరాంనాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడంలో ఇల్లెందు మండలం ప్రధాన భూమిక పోషించాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామంలో గురువారం ఉపాధి కూలీల పని ప్రదేశం వద్దకు వెళ్లి ఆయన ప్రచారం నిర్వహించారు. నాయకులు పూనెం మధు, కాయం రమేష్, రామకోటి, ఆనంద్, మల్లేష్, రామకృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విజయలక్ష్మినగర్ పంచాయతీ కాంగ్రెస్, సీపీఐ నాయకులు గురువారం విస్తతంగా ప్రచారం చేశారు. ఎంపీటీసీ పూనెం సురేందర్, మాజీ సర్పంచ్ పూనెం కవిత, నాయకులు ఎట్టి హరికృష్ణ, ఉడత ఐలయ్య, పగిడిద్దరాజు, బర్ల శ్రీను, ఉపేందర్, హరిసింగ్, మద్దెల గోపి, పండగ రాజశేఖర్, ప్రశాంత్, రాకేష్ పాల్గొన్నారు.

టేకులపల్లి: ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రామ్ చందర్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... దేశ ప్రజలను మోసం చేసిన మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రత బూతులలో ప్రతి ఓటర్లు కలిసి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు.

బీఎస్‌పీ అభ్యర్థి రోడ్ షో


అభివాదం చేస్తున్న సుజాత

ఇల్లెందు: ఇల్లెందు పట్టణంలోని ప్రధాన వీధుల్లో బీఎస్‌పీ అభ్యర్థి కోనేటి సుజాత గురువారం రోడ్ షో నిర్వహించారు. బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్, దార శివరాజ్, రాయల శ్రీను, సుధాకర్, రవి, అశోక్, మహేందర్, శాంతమ్మ, కాంతమ్మ, మంగమ్మలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చందా లింగయ్యను గెలిపించుకుందాం


ప్రచారం నిర్వహిస్తున్న తుడుందెబ్బ నాయకులు

ఇల్లెందు/ ఇల్లెందురూరల్: మహబూబాబాద్ పార్లమెంటు స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న చందా లింగయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆదివాసీ సంఘాల జేఏసీ గురువారం ఇల్లెందు పట్టణంలోని వార్డుల్లో, మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఆదివాసీలంతా చందా లింగయ్యకు ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఆదివాసీల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, నాయకులు సూర్నపాక రామారావు, పినబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.